తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## పవిత్రోత్సవాలకు పద్మావతి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:



తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పవిత్రోత్సవాలు పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఆలయంలో శుద్ధి చేపట్టారు. ఆలయ ఎఇఒ రమేశ్, సూపరింటెండెంట్ శేషగిరి, అర్చకుడు బాబుస్వామి, ఆలయ ఇన్స్పెక్టర్లు సుభాష్, గణేశ్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన స్వర్ణకుమార్‌రెడ్డి 11పరదాలను ఆలయానికి విరాళంగా అందించారు.

## మూషికవాహనంపై అలరించిన లంబోధరుడు



కాణిపాకం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాధుడు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన మూషికవాహనంను అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారికి మూషికవాహన సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, తిరువణంపల్లె , అగరంపల్లె, పట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చినకాంపల్లె, గ్రామాదుల విశ్వకర్మ వంశస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వీరు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకస్వాములు వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ స్వామివారి మూలవిరాట్‌కు వివిధ రకాల పరిమళ సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి అలంకరించి ధూపదీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మరోమారు ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం వివిధరకాల పుష్పాలతో అలంకరించిన తనకిష్టమైన మూషికవాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు నారి కేళ కర్పూర హారతులతో మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, డిప్యూటీ ఈఓ కె.వాణి, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్‌లు రవి, విష్ణు ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రబలుతున్న జ్వరాలు - తల్లడిల్లుతున్న జనం

### శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వైరల్ ఫీవర్



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణం జ్వరాలతో తల్లడిల్లుతోంది. ఎక్కడ చూసినా వైరల్ ఫీవర్, టైఫాయిడ్, మలేరియాతో తల్లడిల్లుతున్నారు. డాక్టర్ వద్దకు వెళ్ళి రెండు రోజుల నుంచి జ్వరమంటే వెంటనే బ్లడ్ టెస్ట్ అంటున్నారు. ల్యాబ్ నిర్వాహకులు అన్ని జ్వరాలకు సంబంధించి వైద్యపరీక్షలు జరుపుతున్నారు. మరోవైపు పుణ్యక్షేత్రంలోని స్వర్ణముఖి మురికి కూపంగా మారి వ్యాధులకు నిలయంగా మారింది. శ్రీకాళహస్తిలో పాదంమోపితే మోక్షం శివయ్యకు ఎరుక, జ్వరంమాత్రం తథ్యమన్న విమర్శలు బాహాటం. ఇటు స్థానిక ప్రజలు అటు భక్తజన యాత్రికులు ఇక్కడి అధ్వాన పరిస్థితులను చూసి జడుసుకుంటున్నారు. సామాన్యుని కుటుంబం వేలాది రూపాయలు వైద్య ఖర్చులకు అప్పులు చేస్తున్నారంటే ఇక్కడి పరిస్థితి ఎంత దారుణంగా మారిందో చెప్పకచెబుతుంది. ఓ వైపు అటు ప్రైవేటు ఆస్పత్రులు, ఇటు ప్రభుత్వ ఆస్పత్రులు జ్వరాల రోగులతో కిటకిటలాడుతున్నాయి. మునిసిపల్ పారిశుధ్య విభాగం కొత్త పారిశుద్ధ్య ఇన్స్పెక్టర్ల కోసం ఎదురు చూస్తుంది. ఇక ఏరియా ఆస్పత్రిలో ప్రతిరోజు జ్వరం బారినపడి రోగులు పలువురు చికిత్సకు తరలిరావడంతో కిటకిటలాడుతోంది. పట్టణంలో ఉన్న 35వార్డుల్లోనూ కార్మికుల్ని నియమించి పారిశుద్ధ్య ప నులు చేపడుతున్నారు.. ముఖ్యంగా 9వ వార్డు దక్షిణకైలాస్‌నగర్‌ను పరిశీలిస్తే ఇక్కడ ఏమాత్రం పారిశుద్యం అధ్వాన్నంగా ఉండేది. నేడు ఆ పరిస్థితి లేదు. ఇక్కడ పారిశుద్ధ్యప్రత్యేక డ్రైవ్ అన్నట్లు మారింది.. దీనికి తోడు గత రెండు,మూడు రోజుల అడపా దడపా కురుస్తున్న వర్షాలతో దోమలు వ్యాప్తిచెందుతున్నాయి. అయితే పురపాలక అధికారులు మాత్రం ప్లాస్టిక్ నిషేధంపై చూపిస్తున్న శ్రద్ధ ప్రజారోగ్యంపై చూపించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన ఏ వైరసో తెలియని జ్వరాలతో జనం తల్లడిల్లుతున్నారు. మరో వైపు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు ఫాగింగ్ చేస్తున్నారు.. గతంలో శ్రీకాళహస్తి పట్టణంలో డెంగ్యూ జ్వరాలు విజృంభించి ప్రాజెక్టు వీధి, పానగల్‌లో ఇద్దరు చిన్నారులు డెంగ్యూతో మృత్యువాతపడ్డారు. అదే విధంగా రూరల్ ప్రాంతాల్లో కూడా మరో ముగ్గురు చిన్నారులు మృత్యువుపాలైనారు. ప్రస్తుతం మళ్ళీ శ్రీకాళహస్తిలో ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ముందుజాగ్రత్త తప్పదు మరి.

**ఇంకా పారిశుద్ధ్యం మెరుగుపడాలి:**

శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో అధ్వానపారిశుధ్యం నెలకొంది. కారణం గత పాలకులు పంచాయతీలను నిర్వీర్యం చేసారు. దాంతో గ్రామాల్లో సర్పంచ్‌లు దిష్టిబొమ్మల్లా మారారు. కనీసం నీటి ట్యాంకులు క్లోరినేషన్‌కు కూడా కాసుల్లేదు.అధికారులు పరుగులు తీస్తూ ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను నిర్వహిస్తుంటే జనాల్లో జవాబుదారి తనం కొరవడింది. ఆయా వార్డుల్లో రోడ్లపైనే కొందరు ఇటు చెత్తాచెదారాలు, అటు డ్రైనేజీ, కొబ్బరిబోండాలు పడేసి వివిధ రోగాలను కలగజేసే దోమలను ఉత్పత్తి చేస్తున్నారు. ఆయా వార్డుల్లో త్రాగునీటి సైతం కలుషితమై సరఫరా అవుతుండడంతో త్రాగునీటి ద్వారా కూడా రోగాలు ప్రభలుతున్నాయి. రాత్రివేళ దోమలు విపరీతమై ఇళ్ళల్లో జనం జాగరణ చేయాల్సి వస్తుంది. ఇళ్ళు అయినా కార్యాయలయాలు అయినా తేడా లేకుండా దోమలదాడి విపరీతమైంది. పట్టణ పగలు సైతం దోమలదాడి జరుగుతుందంటే ఏ స్థాయిలో పరిస్థితి ఎలా వుందో చెప్పకతప్పదు. గతంలో ప్రభుత్వం దోమలదండయాత్ర అంటూ నానా హడావిడి చేయగా ప్రస్తుతం దోమలు జనంపై దండయాత్ర చేస్తున్నాయి. ఇకనైనా పురపాలక అధికారులు పన్నుల వసూళ్ళపై చూపుతున్న శ్రద్ధ ప్రజారోగ్యంపై చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.










## పోలేరమ్మ జాతర విజయవంతంగా నిర్వహించాలి

### కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

వెంకటగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఈ నెల 11వ తేది నుంచి 26వ తేది వరకు జరగనున్న వెంకటగిరి పోలేరమ్మ జాతర సందర్భంగా అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పి సుబ్బరాయుడు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఓ పెంచల్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి వెంకటగిరి పోలేరమ్మ జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటగిరి పోలేరమ్మ జాతర వైభవంగా నిర్వహించేందుకు సంబంధించి శాఖల విభాగాలు ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం వెంకటగిరి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పిలు రాజేంద్ర, రవి మనోహరాచారి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి రామకృష్ణారెడ్డి, టెంపుల్ ఈఓ శ్రీనివాసులు రెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీహరి తదితర అధికారులు పాల్గొన్నారు.

### నేడు పోలేరమ్మ జాతర చాటింపు 25,26 తేదీల్లో అమ్మవారి జాతర



వెంకటగిరి,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ జాతర ఈ నెల 25, 26 తేదీల్లో జరుగుతుందని 11వ తేది మొదటి చాటింపు వేసేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. జాతరను నిర్వహించాలని సాంప్రదాయ ప్రకారం రాజాలకు నిర్వాహకు తాంబూలాలు అందించి అనుమతి చేసుకుంటారు. 18వ తేది జాతర జరుగుతుందని రెండో సాటింపులు వేస్తారు. 22వ తేది ఘటోత్సాన్ని నిర్వహిస్తారు. పోలేరమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఎబ్బంది లేకుండా తగు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే ప్రాణత్యాగంకు సిద్ధం

### - చిత్తూరులో ఎఐటియుసి, సిఐటియుసి ఆధ్వర్యంలో రాస్తారోకో



చిత్తూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తే ప్రాణ త్యాగాలు చేయడానికైనా సిద్ధమని ఎఐటియుసి, సిఐటియుసి నాయకులు హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మంగళవారం చిత్తూరు జ్యోతిరావ్‌పూలే విగ్రహం ఎదుట ఎఐటియుసి, సిఐటియుసి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి జిల్లా ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడికి 58 వేల కోట్ల రూపాయల డివిడెంట్‌ను చెల్లించిన విశాఖ ఉక్కు పరిశ్రమను దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేయడానికి కేంద్రంలోని మోడి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇందులో భాగంగానే బ్లాస్ట్ ఫర్నేస్ రెండింటిని ఉద్దేశపూర్వకంగా మూసి వేశారన్నారు. ఫలితంగా 75 లక్షల టన్నుల సామర్థ్యం నుండి 30 లక్షల టన్నులకు స్టీల్ ఉత్పత్తి పడిపోనుందన్నారు. విశాఖ ఫ్యాక్టరీని అనివార్యంగా నష్టాల ఊబిలో దించాలని కేంద్రంలోని ప్రధాని మోడి ప్రభుత్వం భావిస్తోందన్నారు. రాష్ట్రంలోని టిడిపి, జనసేన ఎంపీల బలంలో కేంద్రంలో అధికారంలో వున్న కూటమి ప్రభుత్వంపై సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లు ఒత్తిడి తీసుకువచ్చి విశాఖ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వమే విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. 32 మంది ప్రాణత్యాగాలతో, 64 మంది ఎంపీల రాజీనామాలతో, 32 వేల ఎకరాల రైతుల భూమిని సేకరించి నిర్మించిన విశాఖ ఉక్కు పరిశ్రమను వదులుకోవడానికి రాష్ట్రంలోని ప్రజలు సిద్ధంగా లేరన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ద్వారా 45 వేల మంది కార్మిక కుటుంబాలు బతుకుతున్నారని, పరోక్షంగా మరో లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేసి ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియుసి, ఎఐటియుసి నాయకులు కాంజీవరం, సురేంద్రన్, జిల్లా సిఐటియు అధ్యక్షులు గిరిధర్‌గుప్తా, ఎఐటియుసి నాయకులు కె.రమాదేవి, విసి గోపినాథ్, కె.మునిరత్నంనాయుడు, ఎస్.జయకుమారి, పి.రఘు, కృష్ణ, మురళీ, సంతోష్, ఆరోగ్యదాస్, చిట్టెమ్మ, విజయగౌరి, బి.కుమారి, ఎ.కవిత, వి.కోమల తదితరులు పాల్గొన్నారు.




## వేనాడు దీవిలో ఘనంగా గంధోత్సవం

### - భారీగా తరలివచ్చిన జనం





తడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

శతాబ్ధాల చరిత్ర కలిగిన తడ మండలం వేనాడు దీవిలో మంగళవారం గంధోత్సవం ఘనంగా ముగిసింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వేనాడు దర్గాకు విశేష ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ షేక్ దావూద్‌షావలి అల్లాతాతగా పూజలందుకుంటున్నారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ ఈ దర్గాకు సాధారణ రోజుల్లోను జనం తండోపతండాలుగా వస్తున్నారు. ఈసారి మంగళవారం 29వ గంధోత్సవం సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు వాయువ్య దిశలో, పులికాట్ సరస్సు మధ్యలో వేనాడు దీవి ఉంది. సూళ్లూరుపేట, శ్రీహరికోట మార్గం నుంచి అటకానితిప్ప చీలురోడ్డు ద్వారా వేనాడు దీవికి భక్తులు చేరుకున్నారు. వన్యమృగసంరక్షణ చట్టం వల్ల వేనాడు దీవికి ఇప్పటికీ మంచి రహదారి నిర్మించలేకపోతున్నారు. ఈసారి కూడా గతుకుల రోడ్డు ప్రయాణం తప్పలేదు. ఆర్టీసీ బస్సులు, ఆటోలు, జీపులు ఎక్కువగా వచ్చాయి. వీటికితోడు దూరప్రాంతాల నుంచి ఖరీదైన వాహనాలు కూడా ఈ మార్గం బాట పట్టాయి. వేనాడు దీవి ప్రధాన గ్రామానికి కొంతదూరంలో అటవీ ప్రాంతాన చిన్నచిన్న గుబురు మొక్కలు, ఇసుక మధ్య ఏర్పడిన ఈ అల్లాతాత సమాధిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. 144 అడుగుల పొడవైన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమాధి ఇక్కడ ఉంది. ఎందరో విఐపిలు, సినీ నేపథ్యం కలిగిన వారు ఈ సమాధి, దర్గాల వద్ద మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా మారింది. మంగళవారం అదే రీతిలో అనేకమంది ప్రముఖులు వచ్చి బాబాను దర్శించుకున్నారు. వేనాడు దీవిలోని హిందువులు దగ్గరుండి గంధోత్సవం జరిపించారు. ముజావర్లు, ముస్లిం మతపెద్దలు వివిధ ప్రాంతాల నుంచి చేరుకున్నారు. దర్గాను విద్యుద్దీపాలంకరణలతో అందంగా అలంకరించగా, గ్రామస్థులు కూడా ఇది తమ పండుగగా భావించి వారికి తోచిన విధంగా తమ ఇళ్లను, వీధులను అలంకరించుకున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల వినోదం కోసం ఖవ్వాలి కార్యక్రమాలు, మేళతాళాలు, భజంత్రీలు వంటివి ఏర్పాటు చేశారు. రాత్రి పొద్దుపోయే దాకా ఇక్కడ పలువురు ప్రముఖులు వస్తున్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు పెద్దసంఖ్యలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.

## సమస్యలకు నాణ్యమైన పరిష్కారం

### - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: సమస్యలపై అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన గ్రీవెన్స్ డే హాలులో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సమస్యలపై అర్జీలు తీసుకుని వచ్చిన ప్రజలు కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, డ్వామా పిడి రాజశేఖర్‌లను కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితంగా పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీల పరిష్కార ప్రగతిపై ప్రతి వారం సమీక్షించడం జరుగుతుందన్నారు. అర్జీలు రీ-ఓపెన్ అయితే వాటికి గల కారణాలను వివరించాల్సి వుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ భవానీ, డిఆర్‌డిఏ పిడి డిఎంకె తులసీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స ఒక్కటే చేయాలి

గుడిపాల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్ఎంపిలు, పిఎంపిలు ప్రథమ చికిత్స ఒక్కటి మాత్రమే చేయాలని, ఎవరైనా ఇంజెక్షన్లు, మందుల ప్రిస్క్రిప్షన్ రాసి ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటామని గుడిపాల పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సంధ్య స్పష్టం చేశారు. కలెక్టర్, డిఎంహెచ్‌ఓ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆర్ఎంపి, పిఎంపి క్లినిక్‌లను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎంపిలు, ఎంఎంపిలు ఇంజెక్షన్లు, సెలైన్లు, రక్తపరీక్షలను క్లినిక్‌ల్లో నిర్వహించ కూడదన్నారు. పిళ్ళారికుప్పంలోని ఓ క్లినిక్‌పై ప్రజల నుండి ఎక్కువ ఫిర్యాదులు రావడంతో ఆమె క్లినిక్‌ను తనిఖీ చేసి అక్కడ వున్న మందులను పరిశీలించారు.

## విభిన్న ప్రతిభావంతులకు ఎమ్మెల్యే గురజాల ఆర్థిక సహాయం

చిత్తూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



విభిన్న ప్రతిభావంతులకు మంగళవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు 50 వేల రూపాయల ఆర్థిక సహాయంను అందజేశా రు. విభిన్న ప్రతిభావంతులు మంగళవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడును మర్యాద పూర్వకంగా ఆయన నివాసం వద్ద కలిశారు. ఎమ్మెల్యే గురజాల ఈ నెల 23న అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవం పురస్కరించుకుని జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ తరపున 50 వేల రూపాయల ఆర్థిక సహాయంను వారికి అందజేశారు.

## వరద బాధితులకు రూ.74 వేల ఆర్థిక సహాయం

చిత్తూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



విజయవాడ వరద బాధితుల సహాయార్థం బోర్డ్ ఆఫ్ యాన్‌సెస్ట్రాల్ అండ్ అల్టర్నేటివ్ మెడికల్ సైన్సెస్ (బాస్) ప్రతినిధులు మంగళవారం కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసి 74,657 రూపాయల చెక్కును అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరి స్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను మంగళవారం బాస్ ప్రతినిధులు రవి, అంజాద్, కిషోర్, భాస్కర్‌లు కలిసి తాము దాతల నుండి వరద బాధితుల సహాయార్థం సేకరించిన మొత్తంను సిఎం సహాయ నిధికి పంపాలని కోరుతూ కలెక్టర్‌కు అందజేశారు.

## గ్రీవెన్స్‌డేకు నాలుగు వినతులు

చిత్తూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి మున్సిపల్ కార్పొరేషన్‌లో మంగళవారం అసిస్టెంట్ కమీషనర్ ఎ.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి నాలుగు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులను పరిశీలించి సత్వరం పరిష్కరించాలని సంబంధిత విభాగ అధికారులకు సహాయక కమీషనర్ ఎ.ప్రసాద్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, ఎసిపి రామకృష్ణుడు, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, సిఎంఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

పాకాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులందరూ అవగాహన కలిగి ఉండాలని కోర్ ఎన్జీవో ప్రోగ్రాం ఫీర్ ఎద్యుకేటర్ బాలాజీ తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోర్ ఎన్జీవో ప్రోగ్రామ్ సంస్థ వారు హెచ్ఐవి పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమని అందువలన విద్యార్థులందరూ ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఓఆర్డబ్ల్యూ లక్ష్మి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయాలు దేశ సంస్కృతి బాంఢాగారాలు : ఎస్కేఆర్

ఎ.కొత్తకోట(చౌడేపల్లి), సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



దేవాలయాలు దేశ సంస్కృతి బాంఢాగారాలని సనాతనధర్మ పరిరక్షణ అవార్డు గ్రహీత, బోయకొండ మాజీ ఛైర్మన్ ఎస్.కె.వెంకట్రమణారెడ్డి అన్నారు. మండలంలోని పంచాయతీ కేంద్రం ఎ.కొత్తకోట వద్ద ఆయన సొంత నిధులతో నిర్మితమవుతున్న హనుమదీశ్వరాలయం, షిర్డీసాయిబాబా, అయ్యప్ప, జ్యోతిర్లింగాలయాల నిర్మాణ పనులను పర్యవేక్షించారు. తేదేపా నాయకుడు జల్లి మనోహర్, స్వామి, గ్రామస్తులు ఆయన వెంట వున్నారు.

## పక్కాగా ఫిర్యాదులు పరిష్కారం : ఎస్పీ

చిత్తూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు ప్రజల నుండి అందిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పక్కాగా సత్వరం పరిష్కరించాలని ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు అధికారులను ఆదేశించారు. పాత జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ సైతం హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

## వివిపురంలో జనసేన జెండా ఆవిష్కరణ

శ్రీరంగరాజపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

మండలంలోని విలాస వరహాపురం పంచాయతీ కేంద్రంలో మంగళవారం జనసేన జెండాను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ పొన్నా యుగంధర్ ఆవిష్కరించారు. గ్రామంలో గ్రామ దేవత కట్ట పుట్టాలమ్మ జాతరకు హాజరైన జనసేన నాయకులను గ్రామస్తులు ఆహ్వానించి కేక్ కట్ చేసి జనసేన జెండా ఆవిష్కరించి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిరంజీవి, విజయ్, ప్రవీణ్, విష్ణు, జిల్లా సంయుక్త కార్యదర్శి మెదివాడ రాఘవ, పెనుమూరు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్‌రెడ్డి, కార్వేటినగరం మండల బూత్ కన్వీనర్ సురేష్‌రెడ్డి, జడినెల్లూరు మండల అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, ఎస్ఆర్ పురం మండల ఉపాధ్యక్షుడు చార్లెస్, విఐపురం గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కట్ట పుట్టాలమ్మ జాతర



శ్రీరంగరాజపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: మండలంలోని విలాస వరహాపురం గ్రామంలో గ్రామ దేవత, కులదైవం కట్ట పుట్టాలమ్మ జాతరను గత మూడు రోజులుగా గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో తెలుగుదేశం నాయకులు, గ్రామ పెద్ద సిద్ధయ్యశెట్టి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతరలో మొదటి రోజు హరికథా కాలక్షేపం నిర్వహించారు. రెండవ రోజు కోలాటాలు, భజనలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజించారు. మంగళవారం పొంగళ్ళు పెట్టి బ్రహ్మోత్సవం నిర్వహించారు. రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు, నియోజకవర్గ, మండల తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసీ పుష్పమ్మ మృతికి నారాయణస్వామి నివాళి

వెదురుకుప్పం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

దేవరగుడిపల్లె మాజీ ఎంపిటిసి బోడి రెడ్డి రామకృష్ణ రెడ్డి సతీమణి బోడి రెడ్డి పుష్పమ్మ ఆకస్మికంగా గుండె పోటుకు గురై మరణించిన సమాచారం తెలిసి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయితీ వావిలిచేనుకు చేరుకుని ఆమె మృతదేహంకు పూలమాలమావేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపిపి బండి నాగరాణి, జడ్పీటిసి చలం పాళ్యం సుకుమార్, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామయ్య, రాష్ట్ర వైసీపీ బిసి నాయకులు బట్టే సుబ్రమణ్యం, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి హేమసుందర్ రెడ్డి, పలువురు నాయకులుపాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్, హెల్పర్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోండి

తవణంపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని ఖాళీగా వున్న అంగన్‌వాడీ వర్కర్, హెల్పర్ పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఐరాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ జి.నిర్మల తెలిపారు. మండలంలోని సంతపల్లె అంగన్‌వాడీ వర్కర్ (ఓసి), నారసింహానలపల్లె హెల్పర్ (ఓసి), వీర్లగుడిపల్లె హెల్పర్ (ఓసి), కారకాంపల్లె హెల్పర్ (ఓసి) పోస్టులు ఖాళీగా వున్నట్లు తెలిపారు. వీటికి 10 రోజుల్లోగా అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలపారు. ధరఖాస్తు అభ్యర్థులు 21 నుండి 35 ఏళ్ళు లోపు వయస్సు కలిగి వుండి వివాహితులైన స్థానికులుగా వుండాలని సీడీపీఓ నిర్మల తెలిపారు.

## విజయవాడ వరద బాధితులకు విజయవాణి దాతృత్వం

చౌడేపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మాబడి, పాఠశాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న విజయవాణి ప్రింటర్స్, విజయవాణి విద్యాలయాలు విజయవాడ వరద బాధితులకు ఆపన్నహస్తమందించింది. ముఖ్యమంత్రి విపత్తులు, సహాయనిధికి రూ. 25లక్షల విరాళాన్నందించి దాతృత్వాన్ని చాటుకొన్నారు. మంగళవారం పుంగనూరు నియోజకవర్గ తేదేపా ఇన్‌ఛార్జీ చల్లా రామచంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి), తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబుల ఆధ్వర్యంలో నాయుని మహేష్‌కుమార్, నాయుని శశికుమార్, నాయుని హర్షలు మంత్రులు నారా లోకేష్, రాంప్రసాద్‌రెడ్డిలకు రూ. 25లక్షలను వరదబాధితుల సహార్థమందించారు. మంత్రులు వారిని అభినందించారు. తేదేపా మండల నాయకులు శ్రీధర్‌రాజు(గిరి), నున్నా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ప్రజాసమస్యల పరిష్కారానికే వార్డుబాట - మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు

కుప్పం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికే వార్డుబాట కార్యక్రమానికి శ్రీకార ం చుట్టినట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధి ఐదో వార్డు త ంబిగానిపల్లి, గుల్లేపల్లి గ్రామాల్లో ఆయన వార్డుబాట కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భ ంగా విద్యుత్ స్థ ంభాలు, రోడ్లు, డ్రైన్లు, పెన్షన్లు, హౌసింగ్‌కు సంబంధించి ప్రజలు వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్లు సెల్వరాజ్, జాకీర్, మాజీ సర్పంచ్ సురేష్‌కుమార్, నేతలు బాబు, నాగేంద్రకుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు తంబిగానిపల్లి మెప్మాచే పదివేల విరాళం

కుప్పంరూరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

విజయవాడ వరద బాదితుల సహాయార్థం మున్సిపల్ పరిధి తంబిగానిపల్లి మెప్మా సంఘాల సభ్యులు పదివేల రూపాయల విరాళ ం ప్రకటించారు. ఈమేరకు చెక్కును మంగళవారం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావుకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సెల్వరాజ్, మాజీ సర్పంచ్ సురేష్‌కుమార్, నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం దాతలు ముందుకు రావాలి

కుప్పం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

విజయవాడ నగరంలో వరద బాధితుల సహాయార్థం దాతలు ముందుకు వచ్చి తగు ఆర్థికసాయం అందించాలని కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. వరద బాధితుల కోసం రూ 1500ల విలువ చేసే వివిధ రకాల సామగ్రితో కూడిన కిట్లను అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు దాతలు ముందుకు రావాలని సాయం చేయదలచిన వారు 9618317124నెంబరుకు ఫోన్‌పే లేదా గూగుల్ పే చేయాలని కోరారు. కాగా వరద బాధితుల సహాయార్థం కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం 30వేలు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు రూ 15001ల విరాళాలను అందించారు.

## ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం

రామకుప్పం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా రామకుప్పంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోదండరామనగర్, రామ్‌నగర్ కాలనీ ల్లోని వినాయక విగ్రహాలను పుర వీధుల్లో బాణ సంచా కాల్పుల మధ్య డప్పు వాద్యాల నడమ ఘనంగా ఊరేగిస్తూ నిమజ్జనంకు తరలించారు. యువత ఉత్సాహంగా పాల్గొ న్నారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం జరిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వి.కోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



స్థానిక శికారీ కాలనీకి చెందిన ఓ మహిళ నిండు గర్భిణీ ఉండి చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించగా అక్కడ మృతి చెందింది. దీంతో ఆమె అంత్యక్రియల నిమిత్తం వి.కోట పంచాయతీ తరపున సర్పంచ్ పిఎస్ లక్ష్మమ్మ కుమారుడు రాష్ట్ర వైకాపా నేత పిఎస్ నాగరాజు ఐదువేల రూపాయల సాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు.

## సర్పంచ్ చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం

శాంతిపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

గుంజార్లపల్లి పంచాయతీ ఎంఎస్ఆర్ కాలనీలో దాదాపు పదేళ్లుగా నెలకొన్న నీటి సమస్యను సర్పంచ్ జనార్ధనరెడ్డి పరిష్కరించారు. ప్రభుత్వాలు మారినా కాలనీ ప్రజలకు నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడేవారు. మంగళవారం సర్పంచ్ జనార్ధనరెడ్డి చొరవ చూపి కాలనీలో నూతనంగా బోరు డ్రిల్లింగ్ చేయించారు. నీరు పుష్కలంగా రావడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఐలమ్మ పోరాట స్ఫూర్తి గొప్పది

కోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి గొప్పదని రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు కనుపూరు జగదీష్ అన్నారు. మంగళవారం మండల పరిదిలోని వెంకనపాళెం గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళురించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ బలహీన వర్గాల హక్కుల కోసం ,సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు ఆమె పోరాటం చేశారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లమాల పిచ్చియ్య, పేట వెంకట్రావ్, వెంకటేశ్వర్లు, గుత్తికొండ రవికుమార్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజులకు 135 వినాయక విగ్రహాలు నిమజ్జనం

వాకాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ఈ నెల 7న వినాయక చవితి పండగను పురస్కరించుకుని రెండవ రోజు అయినా సోమవారం సుమారు 136 పైగా వినాయక విగ్రహాలను సముద్రంలో నిమజ్జనం చేశారు. వాకాడు మండలం తూపిలిపాలెం సముద్ర తీరంలో గూడూరు డిఎల్పిఓ రమణ, ఎంపిడివో మనోహర్ గౌడ్, సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని డిఎల్‌పిఓ రమణ తెలిపారు. వినాయక చవితి భక్తులు సందడి చేశారు. నాయుడుపేట, గూడూరు, ఓజిలి చిట్టమూరు, కోట, వాకాడు ప్రాంతాల నుండి వందల సంఖ్యలో ట్రాక్టర్లు, లారీలులో వారి సంఖ్యలో జనాలు వినాయక నిమర్జనానికి తిలకించారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్‌పి రవి మనోహరాచారి

వెంకటగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఈ నెల 25, 26 తేదీల్లో జరగబోవు వెంకటగిరి గ్రామ శక్తి స్వరూపిణి పోలేరమ్మ జాతర ఏర్పాట్లను ఏఎస్పీ రవి మనోహరాచారి పరిశీలించారు. పట్టణంలోని పోలేరమ్మ గుడి, అమ్మవారిని తయారు చేసే చాకలి వీధి, జినుగల వారి వీధిలోని అలంకార మండపం, అమ్మవారి నిమజ్జనం మండపాలను ఎస్పీ పరిశీలించారు. జాతర నిర్వహణ తీరును సిఐ వెంకటరమణను అడిగి తెలుసుకున్నారు. జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు వస్తారని అందరూ ఒకే రోజు ఊరేగింపులో పాల్గొంటారని తెలిపారు. వీధులు చిన్నవిగా ఉన్నందున ఇరుకు ఇరుకుగా ఉంటుందని వివరించారు. పోలేరమ్మ దర్శనానికి కూడా లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిపారు. ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఏఎస్పీ కోరారు.

## మామిడి తోటలో పనిచేస్తున్న కాపలాదారుడు మిస్సింగ్

### మామిడి తోట యజమానురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని తిక్కవరం గ్రామ రెవెన్యూ ఉన్న ఓ మామిడి తోటలో అంకయ్య అనే గిరిజనుడు గత కొంత కాలంగా పనిచేస్తున్నాడు. సోమవారం నుండి కనిపించకుండా పోయాడని మామిడి తోట యజమానురాలు చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. అనంతరం ఎస్ఐ సురేష్ బాబు మాట్లాడుతూ ఆ మామిడి తోటలో గత కొద్ది రోజుల నుండి గిరిజన దంపతులు కాపలాగా ఉంటున్నారని వారితో పాటు అంకయ్య అనే వ్యక్తిని కూడా కాపలాకి పెట్టుకోవడం జరిగిందని ఆ వ్యక్తి ఇప్పుడు కనిపించకపోవడంతో మామిడి తోట యజమానురాలు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేయడం జరిగిందని పూర్తి విషయాలు దర్యాప్తులో తెలియాల్సి ఉందన్నారు.

## జనరల్ పడ్స్ నిధులను దుర్వినియోగం చేస్తారా..?

### ఎంపిపిని నిలదీసిన సర్పంచులు..వాడి వేడిగా మండల మీట్

గుడుపల్లి,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : మండల పరిషత్ సాదారణ నిధులు దుర్వినియోగం చేశారంటూ ఎంపిపి వరలక్ష్మీపై మండలంలోని పలువురు సర్పంచులు ధ్వజమెత్తారు. సోమవారం జరగాల్సిన మండల సర్వ సభ్య సమావేశం వాయిదా పడగా మంగళవారం సమావేశానికి కోరం మేరకు సభ్యులు హాజరు కావడంతో మండల సర్వసభ్యసమావేశం మంగళవారం ఎంపిపి వరలక్ష్మీ అధ్యక్షతన ఉదయం 11గం॥ ప్రారంభమైంది. ఈసమావేశంలో మండల పండ్స్ దుర్వినియోగం చేశారని దీనిపై వివరణ ఇవ్వాలని సర్పంచులు ఎంపిపిని నిలదీశారు. దీంతొ సమావేశం అర్ధాంతంగా ముగించారు. సర్పంచులు నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నేతలు జడ్పిటీసి క్రిష్ణమూర్తి, ఎంపిడిఓ, ఎంఆర్‌ఓ శీతారాం, ఎఓ నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

## వరద బాధితుల సహాయార్థం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని గూడూరు సాయి సత్సంగ నిలయం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు పట్టణంలో సాయి సత్సంగ నిలయం, చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. పట్టణంలోనే అనే దుకాణాల వద్దకు వెళ్లి వారి వంతుగా సహాయం అందించాలని కోరారు. వ్యాపారస్తులు ప్రజలు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందించారు. అనంతరం హింధూ ధర్మ పరిషత్ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ కోటా సునీల్ కుమూర్ స్వామి మాట్లాడుతూ విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు దీన స్థితిలో ఉన్నారని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అనే చర్యలు తీసుకుంటుందని అయితే మన వంతు కూడా సహాయం అందించాలని ఉద్దేశంతో విరాళాలు సేకరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి చెంచురామయ్య, గుబ్బా చంద్రశేఖర్, శ్రీధర్, కిషోర్ రెడ్డి, జయ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం దుప్పట్లు పంపిణీ

### ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ దంపతులు

గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



వరద బాధితుల సహాయక చర్యలలో భాగంగా విజయవాడ హౌసింగ్ బోర్డు కాలనీలో తన సొంత నిధులు 5 లక్షల రూపాయిలతో బాధితులకు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సంధ్యారాణి మాట్లాడుతూ వరదల వలన ఇక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. ఇక్కడ ఇళ్లలోకి నీరు వచ్చేసి తినడానికి తిండి లేక ఉండటానికి సరిగా వసతులు లేకుండా ఇబ్బంది పడుతున్నారన్నారు. సమర్ధవంతమైన ముఖ్యమంత్రి కాబట్టి రాత్రింబవళ్ళు అందరిని అప్రమత్తం చేసుకుంటూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న అందరి ఎమ్మెల్యేలను వరద ప్రాంతాలలో పర్యటించి వారికి అండగ నిలబడమని ఆదేశించారన్నారు. సహాయక చర్యల్లో భాగంగా ఇక్కడున్న వారికి సరుకులు, దుప్పట్లు అందించడంలో భాగంగా తమ వంతు కృషిగా తాను, తన భార్య పాల్గొన్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, ఈశంశెట్టి నటశేఖర్, యువత ప్రణీత యాదవ్, ఓం ప్రకాష్, మల్లి కళ్యాణ్, వేముల సునీల్, గుండాల సందీప్, అల్లం సాయి పాల్గొన్నారు.

## రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్‌చే ఆర్థిక సహాయం

చిల్లకూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

గూడూరులోని బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన దిలీప్ అనే యువకుడు అనారోగ్యానికి గురయ్యాడు. ఇతనిది పేద కుటుంబం కావడంతో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రయించారు. ఆ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు వెంటనే స్పందించి, అతని హైదరాబాదుకు పిలిపించి స్థానిక అపోలో హాస్పిటల్లో వైద్యం చేయించి, ఆరు నెలలకు సరిపడా 20 వేల రూపాయిలు విలువచేసే మందులను అనారోగ్య బాధితుడు దిలీప్‌కి ట్రస్ట్ సభ్యుడైన మనోజ్ కుమార్ ద్వారా అందజేశారు. ఇది వరకు కూడా దిలీప్ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం నగదును అందజేసినట్లు తెలియజేశారు.

## అన్నిదానాల కన్నా అన్నదానం మంచిది

### ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

అన్ని దానాల కన్నా అన్నదానం మంచిదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని గొల్లపాలెంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎమ్మెల్యే స్వయంగా అన్నం కూరలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం మంచిదని తెలిపారు. అందరిలో తెలిపారు. అన్నిదానాల కన్నా అన్నదానం అనేది గొప్పదని తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు ఐదు రూపాయిలకే అన్న క్యాంటీన్ కూడా పేదల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెంకటగిరిలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వరరావు, సిఐ ఏవి రమణ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరం రాజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంస్య పతకం సాధించిన ఎన్‌బీకేఆర్ ఎన్‌సీసీ విద్యార్థి

కోట,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టి లో నావెల్ వింగ్‌లో ఎన్.సి.సి విద్యార్థి బోయిల్ల మహీధర్ రెడ్డి అనే (ఈసీఇ ) విద్యార్థి ఆల్ ఇండియా నౌసైనిక్ క్యాంప్‌లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు నావాల్ స్పెషలైజ్డ్ సబ్జెక్టులోలో హెల్త్ అండ్ హైజీన్ అనే పోటీల్లో కాంస్య పతకం సాధించారని నావల్ ఎన్.సిసి అధికారి డాక్టర్. మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఆమేరకు మహీదర్ రెడ్డిని కళాశాల కరస్పాండెట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్, డాక్టర్, వి.విజయకుమార్ రెడ్డి ఈసిఈ విభాగాధిపతి డాక్టర్, జి.హరినాథ్‌రెడ్డిలు అభినిందించారు.

## శ్రీనివాస్ సత్రం వద్ద మృత దేహం లభ్యం

కోట,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

వాకాడు మండలం తూపిలిపాళెం సముద్ర తీరంలో వినాయక నిమజ్జనం భాగంగా ఒకరి మృతి చెందగా మరో ఒకరి మృత దేహం ఆచూకీ తెలియరాలేదు. గజ ఈతగాళ్లు గాలించిన ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలో మంగళవారం కోట మండలం కొత్తపట్నం పంచాయతీలోని శ్రీనివాస్‌సత్రం సముద్రం ఒడ్డున మునిరాజా మృత దేహం బయట పడినట్లు పోలీసులు తెలిపారు. ఆమేరకు మృత దేహన్ని పోస్టు మార్టం నిమిత్తం వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

## పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ఒకే చోట కలిసి చదువుకున్న విద్యార్థులందరూ ఎన్నో ఏళ్ళ తరువాత అదేచోట కలిశారు. చిన్నతనం నాటి తీపి జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. పట్టణంలోని చర్చివీధిలో ఏర్పాటై ఉన్న జిఎంయుపి పాఠశాలలో 1986 – 87లో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలిశారు. ఎవరెవరు ఎక్కడ ఉన్నారో వారి స్థితిగతులు, ఉద్యోగాలు, వ్యాపారాలు వంటి వాటిని స్నేహితులు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ నేపథ్యాలు తెలుసుకుని ఉల్లాసంగా గడిపారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారు కూడా పాఠశాలకు చేరుకుని గత జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డిలను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాణం ఉన్నంత వరకు జగన్ వెంటే

### - వైసీపీ నేత సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి

కోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



తనకు ప్రాణం ఉన్నంత వరకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే రాజకీయ ప్రయాణం కొనసాగిస్తానని సిద్ధవరం సొసైటీ మాజీ ఛైర్మన్ సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి స్పష్టం చేశారు. ఆయన కోటలో 'మీరు పార్టీ మారుతారని మీపై ఓ నాయకుడు ఒత్తిడి తీసుకొస్తున్నారని ప్రచారం' జరుగుతున్న విషయాన్ని విలేఖరులు ప్రస్తావించారు. దీంతో ఆయన పైవిధంగా సమాధానమిచ్చారు. తనకు క్రమశిక్షణ, విశ్వసనీయత అనేది ఉందని చెప్పుకొచ్చారు. ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని పేర్కొన్నారు. గడప గడపకు సంక్షేమాన్ని అందజేశారని తెలిపారు. అమ్మఒడి, రైతుభరోసా, చేనేత కార్మికులకు చేయూత, మత్స్యకారులకు భరోసా, ఫీజు రీయంబర్స్‌మెంట్, వైఎస్సార్ చేయూత.. ఇలా ఎన్నో పథకాలను నేరుగా లబ్ధిదారులకే బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేశారని చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు గుణపాఠం నేర్పుతారన్నారు.

## పెరుమాళ్ళపల్లిలో కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**తిరుపతిరూరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** కాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే వ్యాధి నివా రణ చేసుకోవచ్చునని పెరుమాళ్ళపల్లి గ్రామ స ర్పంచ్ మొక్కల భారతి తెలిపారు. రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల సౌక ర్యార్థం టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పెరుమాళ్ళపల్లిలో కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చే సారు. రాస్ మహిళా పొదుపు సంఘాల ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ మహిళలు, బరు వు తగ్గడం, తరుచు జ్వరం రావడం, నీరసంగా ఉండటం, దగ్గరావడం, నిరంతరం తలనొప్పి, మూత్ర నాళంలో రక్తం రావడం తదితర సమస్యలు ఉంటే కాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేసుకోవాలని సూచించారు. టాటా ట్రస్ట్ ద్వారా ఉచిత కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దుర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఉప సర్పంచ్ సెహనా బేగం, వైద్యులు వెంకయ్యబాబు, రాస్ సిబ్బంది నాగేశ్వరరావు, నాగరాజు, నీలమ్మ, సులోచనమ్మ, షాహిన తదితరులు పాల్గొన్నారు.

## కాలూరు క్రాస్‌లో ప్రభుత్వ భూమిని సరిహద్దులు గుర్తింపు

**తిరుపతిరూరల్, సెప్టెంబర్10 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ సి. మల్లవరం గ్రామ పంచాయతీ పరి ధిలోని కాలూరు క్రాస్ వద్ద వున్న ఖరీదైన ప్రభుత్వ భూమిని పరిరక్షించుటకు తిరుపతిరూరల్ రెవెన్యూ యంత్రాంగం సిద్ధమైంది. తిరుపతి-చంద్రగిరి ప్రధా న రహదారి పక్కన వున్న కోట్లు విలువ చేసే ప్రభు త్వ భూమిని కొందరు ప్రవేట్ వ్యక్తులు ఆదివారం చదును చేసిన విషయం తెల్సిందే. ఈ విషయాన్ని



ప్రధాన దినపత్రికలలో వార్త కథనం ప్రచురణ కావ డంతో తిరుపతిరూరల్ రెవెన్యూ యంత్రాంగం అప్ర మత్తమైంది. సర్వేనెంబర్ 69లో ఉన్న ప్రభుత్వభూమి సరిహద్దులను గుర్తించి, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసే పనిలో రెవెన్యూ సిబ్బంది నిమగ్నమైనారు. ఈ మేరకు సి..మల్లవరం గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాస్, సర్వేయర్ యాస్పిన్, పెరుమాళ్ళపల్లి సర్వేయర్ సాయి, చెర్లోపల్లి సర్వేయర్ సాయిల తో కలిసి ప్రభుత్వ భూమి సరిహద్దులను గుర్తించారు. తిరుపతిరూరల్ తహశీల్దార్ ఆదేశాల మేరకు 69సర్వేనెంబర్‌లో వున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించుటకు సరిహద్దులను గుర్తించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, కొందరు స్వార్ధపరుల ప్రయోజనాలకు కబ్జా కాకుడదని సూచిస్తున్నారు.

## భక్తులకు సంతృప్తికర సేవలు





**తిరుమల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులకు ప్రశాంతంగా, సంతృప్తికర సేవలందించేందుకు పనిచేస్తామని ఇద్దరు అధికారులు తెలిపారు. ఆలయ పేష్కార్‌గా కెఎన్ రామ కృష్ణ, వైకుంతం 2 క్యూకాంప్లెక్స్ ఏఈఓగా శ్రీహరి నియమితులయ్యారు. ఇద్దరూ భక్తుల సేవలో పలు రకాలుగా సేవలందించి, మంచి అధికారులుగా పేరుంది. గతంలో రామకృష్ణ వసతి కల్పన విభాగం ఓఎస్‌డిగా పనిచేశారు. ఇద్దరు అధికారులు బాధ్యతలు చేపట్టారు.

## రాజకీయ అనుభవం చంద్రబాబుకే సాధ్యం



**తిరుపతి, సెప్టెంబర్ 10ప్రభాతవార్త** వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి విద్యా ర్థి దశనుండే రాజకీయరంగ ప్రవేశం చేసిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రఖ్యాతిని అత్యున్నతస్థాయికి తీసుకెళా ్లరని టిడిపి నేత పాలకం వెంకటేశ్ చెప్పా రు. తన రాజకీయ అనుభవంతో, ముఖ్య మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన అవగాహ నతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి థంలో నడిపిస్తున్నారన్నారు. విజయవాడ వరదల్లో తన వయసును లెక్కచేయక ప్రజలకు తోడుగా 24గంటలూ రోడ్లపై ఉండి వరద నివారణకు, బాధితులకు సకాలంలో సత్వరసాయం అందించేలా చూడటమంటే ఆయన అనుభవం నిదర్శనమన్నారు. మంగళవారం సిఎం చంద్రబాబునాయుడు వివాహమహోత్సవం పురస్కరించుకుని పద్మావతిపురంలోని పాస్ మనోవికాస్ మానసిక దివ్యాంగుల క్షేత్రంలో దివ్యాంగుల మధ్య కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగొండ బాబు, జడపల్లి చిన్ని, ఆముదాల గిరిబాబు, కోటేశ్వర్‌రెడ్డి, అద్దంకి బాబు, పానగం గిరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## తొలి వేలుపు వినాయకుని పూజిద్దాం - ఎంజీ రెడ్డి



**రేణిగుంట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** అన్ని విపత్తులను తొలగించే తొలి వేలుపు శ్రీ వినాయకుని భక్తిశ్రద్ధలతో పూజించాలని టీడీపీ యువ నేత ఎం.జి.రెడ్డి భక్తులకు పిలుపునిచ్చారు. రేణిగుంట జీఎం వీధిలో జయ విఘ్నేశ్వర కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీడీపీ యువనేత ఎం.జి.రెడ్డి, జూలియన్ అనిల్ పాల్గొన్నారు. అన్న ప్రసాదాన్ని భక్తులకు సహపంక్తి రూపంలో వడ్డించారు. కార్యక్రమంలో ఆషా స్వచ్చంద సేవాసమితి అధ్యక్షులు జూలియన్ రాజు, కమిటీ సభ్యులు లక్ష్మణ, సుమన్, పవన్, ధనంజయులు, గజ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భక్తులను ఆకట్టుకున్న భరత నాట్యం



**పుత్తూరురూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణం ఈశ్వరగుడి వీధిలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి మండపం వద్ద ఏర్పాటు చేసిన భరత నాట్యం భక్తులను ఆకట్టుకుంది. ఉదయం స్వామివారికి విశేష పూజలు, అలంకరణలు అర్చనలు చేశారు. మధ్యాహ్నం మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి భరత నాట్యం థాంక్యూ భక్తులను ఆటట్టుకుంది.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**పుత్తూరురూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేదీ హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పుత్తూరు మండలం గొల్లపల్లి హైస్కూలులో మంగళవారం ఉదయం ఎస్ఏ రైటింగ్, మధ్యాహ్నం డ్రాయింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు గొల్లపల్లి హైస్కూలు ప్రధానో పాధ్యాయురాలు బి.భారతి, హిందీ ఉపాధ్యాయులు ఎన్.శ్రీరాములు, జి.చంద్రశేఖర్‌లు పాల్గొని విజయ వంతంగా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## రికార్డులు లేని వాహనాలు సీజ్ చేస్తాం..సిఐ

**తొట్టంబేడు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** ద్విచక్రవాహనదారులు వాహనాలకు సంబంధించిన రికార్డులు లేకపోతే వాహనాలు సీజ్‌చేస్తామని టుటౌన్ సిఐ వెంకటేశులు హెచ్చరించారు. మంగళవారం ఆర్టీసి బస్టాండు కూడలి వద్ద పలు ద్విచక్రవాహనదారులు, మైనర్‌లు వాహనాలు నడుపుతుండడంతో గుర్తించిన సిఐ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అంతేకాకుండా కొందరు రికార్డులు లేని వాహనాలను స్టేషన్‌కు తరలించారు. ఎవరైనా రాత్రివేళల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అంతేకాకుండా వినాయకచవితి వేడుకల్లో భాగంగా నిమజ్జనాల్లో ఎలాంటి వివాదాలు లేకుండా ఆధ్యాత్మికతో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. వాహనాల తనిఖీల్లో సిఐతో పాటు, హెడ్‌కానిస్టేబుల్ సురేష్, సిబ్బంది కిషోర్, ప్రవీణ్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంత కస్టమర్లకు బజాజ్ అలియంజ్ సహాయం

**తిరుపతి విద్య సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల వరదలు ప్రజలు జీవితానికి,ఆసక్తి విస్తృత స్థాయిలో నష్టాన్ని కలిగించాయని,రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావితం వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని అందించనున్నట్టు సంస్థ ప్రకటించింది.ఈ మేరకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో,సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్మెంట్లను అందించి వారి పట్ల తమ నిబద్ధతను తెలుపుతున్నట్టు సంస్థ ప్రతినిధి చెప్పారు.ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ ప్రజలకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందన్నారు.ఈ విపత్తు వలన ప్రభావితమైన వారికి సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉందన్నారు.బజాజ్అలియంజ్ తో పాటు ఇన్సూరెన్స్ పరిశ్రమ పౌరులకు,ప్రత్యేకించి సంక్షోభ సమయాల్లో,సేవలు అందించడానికి అంకితం అయిందన్నారు.

## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**వడమాలపేట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** పోషకాహారంతో సం పూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని ప్రాజెక్టు డైరెక్టర్ జయలక్ష్మి పేర్కొ న్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కం గా తీసుకొచ్చిన పోషకాహార మా సోత్సవాల్లో భాగంగా మంగళ వారం వడమాలపేట మండలం శ్రీ బొమ్మరాజపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషక విలువలు కలిగిన వంటకాలు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు తల్లి చేతి వంటకం ద్వారా మరిన్ని పోషకాహారంతో పాటు రుచికరమైన ఆహారం లభిస్తుందన్నారు. తృణాధన్యాలను ఆకు కూరలను ఆహారంలో ప్రతి రోజు చేర్చి తినాలని అంగన్‌వాడీ సేవలను అందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో పద్మజ, సూపర్‌వైజర్ రోజా రమణి, పంచాయతీ కార్యదర్శి జోష్ణదేవి, మహేశ్వరి, కల్పన, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాతమ్మ, లక్ష్మిదేవి, జయలక్ష్మి, సహాయకులు, గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాకు 114 మంది హాజరు: 69 మందికి ఉపాధి



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్ఛ్సేంజ్,సిడాప్ ఆర్‌డిఏ సం యుక్తంగా మంగళవారం నిర్వ హించిన 'జాబ్‌మేళాలకు' విశేష స్పందన లభించింది. శ్రీకాళహస్తి లోని యువతి యువకులకు స్వయంఉపాధి కల్పనకు జాబ్‌మేళా కార్యక్రమాలను శ్రీ విద్యాప్రకా శానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించారు.ఈ జాబ్‌మేళాకు శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి మొత్తం 114 మంది యువతీయువకులు హాజరు కాగా 69 మందికి వివిధ కంపెనీల్లో ఉపాధి కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. జాబ్‌మేళాకు 7 బహుళ జాతి కంపెనీల ప్రతినిధులు హాజర య్యారు.ఈ జాబ్‌మేళా కార్యక్రమాల్లో డాక్టర్ శ్రీలత,ప్రిన్సిపల్ బి.సతీష్, జెకెసి కో ఆర్డినేటర్ గిరిజ, జి.దశరధాచ్చారి, ఏ గణేష్, స్కిల్ డెవలప్‌మెంట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎన్‌లక్ష్మీమో హన్, పి.వినయ్‌లు పాల్గొన్నారని నిర్వాహకులు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్ లోకనాథం మంగళవారం తెలిపారు.

## 26 నుంచి జుంలేపేర్‌షావలి అల్లా ఉరుసు



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 10 ప్రభా తవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని పవిత్ర జీవనది స్వర్ణముఖీ తీరాన జీవ సమాధి అయిన జుంలేపేర్ షా వలిఅల్లాహ్ వారి ఉరుసు మహోత్స వం ఈ నెల 26నుంచి ప్రారంభం అవుతుందని నిర్వాహకులు తెలి పారు.ఈ మేరకు స్థానిక శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించా రు.పట్టణానికి చెందిన ప్రజలు కుల మతాలతో సంబంధం లేకుండా జుంలేపేర్‌షావలి అల్లాహ్‌ను దర్శించుకొని పూజలు చేయటం ఆనవాయితీ. అంతేకాక ప్రముఖ గజల్ శ్రీనివాసులు,డ్రమ్స్ శివమణి, సినీ నటులు సుమన్ బాబాకు నిత్య భక్తులుగా ఉన్నారు. ఏడాదిలో ఒక సారి అయినా ఇక్కడకు వచ్చి దర్శించుకొని ప్రార్థించుకొని తమ గురించి అల్లాహ్ వద్ద ప్రార్థించమని వేడుకోవటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో ఇక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసారు. ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎంఎల్ఏ మాట్లాడుతూ ఉత్సవాలు మన సంప్రదాయాలకు నిదర్శనాలు. కుల మతాలకు అతీతంగా మనం కలసి కట్టుగా జరుపుకోవాలి! ఉత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.దర్గా పీఠాధిపతి సయ్యద్ ఆహమ్మద్,సయ్యద్ బాబాఫరీద్‌లు బాబా ప్రసాదాలను అందించి చాదర్‌తో సత్కరించారు.26న జెండా నిషాన్‌తో ప్రారంభమయ్యే ఉరుసు మహోత్సవం 27వ తేది గంధోత్సవం, 28న ముంబాయి ఖవ్వాలి కళాకారు లతో ఖవ్వాలి పాట కచేరి, 29న తహలీల్ ఫాతెహాతో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో దర్గా ఉరుసు కమిటి అధ్యక్షుడు ఒరుగంటి నాగేశ్వరరావు,న్యాయవాదులు గరికపాటి రమేష్‌బాబు, జి.రాజే శ్వరరావు, కన్వీనర్ జమ్రుద్‌బాషా, మహమ్మద్ అన్సర్‌దిలావర్, హుస్సేన్ దర్గా మసీదు ఇమామ్ సాజిద్ ఖాదిరి,రాష్ట్ర మైనారిటి సెల్ కార్యదర్శి షాకిర్ అలి రహీం ఖాన్‌లు పాల్గొన్నారు.

## అర్ధనారీశ్వరాలయం వద్ద భక్తులకు అన్నదానం



**తొట్టంబేడు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** బైపాస్‌రోడ్డు స్వర్ణముఖినదీతీరాన వెలసిన అర్ధనారీశ్వరస్వామి ఆలయంలో వినాయ కచవితి సందర్భంగా ఆరోవార్డుకు చెందిన తెలుగుదేశంపార్టీ నాయకుడు మునిరాజ యాదవ్ సారధ్యంలో ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వ హించారు. అనంతరం ఆలయ పూజారి వారికి స్వామిఅమ్మవార్ల తీర్ధప్రసాదాలను అందించి ఆశీర్వచనాలను అందించారు. ఆలయ ప్రాంగణంలో 500మంది భక్తులకు పైగా అన్నదానం నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతిధి రెడ్డివారిగురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు గాలిచలపతినాయుడు, దశరధాచారి, పార్టీ సీనియర్ నాయకుడు పేటబాలాజీరెడ్డి, మహిళా నాయకురాలు పద్మజ, తీర్ధంవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేశం నాయకుని మృతి భాదాకరం



**తొట్టంబేడు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** మండలంలోని చోడవరం గ్రామ పంచాయతీకి చెందిన వంకాయల శ్రీనివాస్‌యాదవ్ గుండెనొప్పితో ఆకస్మికంగా మృతిచెందడంతో ఎంఎల్ఏ బొజ్జలసుధీర్‌రెడ్డి సూచనల మేరకు శ్రీనివాస్‌యాదవ్ బౌతిక కాయానికి పూలమాల వేసి మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు నివాళులు అర్పించారు. అనంతరం చరవాణి ద్వారా ఎంఎల్ఏ మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని భోరోసా ఇచ్చారు.అనంతరం చరవాణి ద్వారా బొజ్జలబృందమ్మ, రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు ప్రగాడ సాగుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి చోడవరం చంద్రారెడ్డి, బిసి సెల్ నాయకులు సురేంద్రయాదవ్, తాతయ్య, యర్రయ్య, గురునాధం తదితరులు పాల్గొన్నారు.

## సిఐను సన్మానించిన టిడిపి నేతలు



**పుత్తూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** పుత్తూరు అర్బన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సురేంద్రనాయుడును మంగళవారం పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎన్.ఎన్.ధనపాల్, ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాలి గోపినాథ్, నాయకులు ప్రసాద్ నాయుడు, కేశవాచ్చారి, మురళీకృష్ణ, నర్రా జయచంద్ర, విక్కీ రాయల్, ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నష్టపరిహారం అంచనాలో తహశీల్దార్‌లు, డిటిలు



**.తొట్టంబేడు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** విజయవాడకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చి న విషయం విదితమే. చిన్నారులు, బాలింతలు, గర్భిణీస్త్రీలు ఉండలేని పరిస్థితి నెలకొంది. గత 50ఏళ్ళ చరిత్రలో రాని వరద ఈఏడాది రావ డంతో విజయవాడ తల్లడిల్లిపోయింది. సర్ ఆర్ధన్‌కాటన్ కృష్ణానదిపై ని ర్మించిన ప్రకాశం బ్యారేజీ నుంచి కొన్ని లక్షల క్యూసెక్కుల నీటిని సము ద్రంలోకి విడుదల చేస్తున్నారు. అయి తే వరదలు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో అక్కడ ప్రజల నేలకూలిన ఇండ్లు, నష్టపరిహారాన్ని అంచనావేయడానికి తిరుపతి జిల్లా నుంచి కూడా అధికారులను నియమించారు. ఈనేపథ్యంలో తొట్టంబేడు తహశీల్దార్‌తో పాటు 11మంది డిటిలను 11వార్డులు కేటాయించి అక్కడ నష్టపరిహారాన్ని అంచనావేయాలని వాటిని పోటోలతో సహా ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో ఫోటోతీసి అప్‌లోడ్ చేయాలని తొట్టంబేడు తహశీల్దార్ మధుసూధనరావు తెలిపారు. ఆయన గత మూడు రోజుల నుంచి విజయవాడలోని బెంజిసర్కిల్ వార్డు నంబర్ 19 , వార్డు నంబర్ 41 భవానీపురంలో పర్యటిస్తూ ప్రతి ఇంటిని సర్వేచేసి అక్కడ ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని పోటోలు తీసి ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తున్నారు. ఒక్కొక్క డిప్యుటీ తహశీల్దార్‌కు 100 నుంచి 120ఇండ్లు కేటాయించి సర్వేచేసి నష్టపరిహారాన్ని అప్‌లోడ్ చేస్తున్నారు. ఇక విద్యుత్‌ను పునరుద్దరించేందుకు శ్రీకాళహస్తి నుంచి విద్యుత్ సిబ్బంది వెళ్ళి మరమ్మత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఈనేపద్యంలో ప్రతి ఇంటికి జరిగిన నష్టాన్నిఅంచనా వేయడానికి తహశీల్దార్, డిటిలను నియమించింది. దీంతో వీరంతా విజయవాడలోని వారికి కేటాయించిన ప్రాంతాల్లో ప్రతి ఇంటిలోని కుటుంబసభ్యులను కలసి పరిహారాన్ని అంచనావేసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. మంగళవారం వరకు 490 ఇండ్లును సర్వేచేసి నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.

## శవరాజకీయాల్లో దిట్ట జగన్‌రెడ్డి



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** శవరాజకీయాల్లో దిట్ట జగన్‌రెడ్డి అని బిసి విభాగం తెలుగుదేశంపార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో బిసి నాయకులు మాట్లాడుతూ తన సొంతబాబాయి హత్యను కూడా స్వార్ధ ప్రయోజనాలకు వాడుకుని అధికారం కోసం నైతిక విలువలను గాలికి వదిలివేసి రక్తదాహంతో రగిలిపోయే జగన్‌రెడ్డి శవరాజకీయాల్లో దిట్ట అని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు జగన్‌రెడ్డి బృందం ధనదాహం తీర్చుకోవడానికి బుడమేరుకు గండ్లు కొట్టి, అక్రమించుకుని ప్లాట్లు వేసుకునివిక్రయించిన కారణంగానే నగరం వరదనీటిలో చిక్కుకుని ప్రజానీకం విలవిలలాడారని ఆరోపించారు. అధికారం అండగా సైకోజగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి 50మందిని చంపి, ఐదు గ్రామాలు నామరూపాలు లేకుండా చేసిన విషయాన్ని తన సొంత జిల్లా అయిన కడప జిల్లా వాసులు మరచిపోరని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ బిసి నాయకులు మిన్నల్‌రవి, డా. యం.ఉమేష్‌రావు, నెమళ్ళూరుసుబ్రమణ్యం, కోటచంద్రశేఖర్, సునీల్, భాస్కర్, మణి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వండి



**తిరుపతి విద్య, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** రాయలసీమకే తలమానికమై నిత్యం వందలాది మంది రోగులకు వైద్య సదుపాయాలు కల్పిస్తున్న స్విమ్స్ భారత దేశంలో గొప్ప పేరు ప్రఖ్యాతలు కలిగి ఉన్నది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన పదువులలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని స్విమ్స్ పరిపాలన పదవులలో బీసీ ప్రొఫెసర్లకు అధిక ప్రధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో స్విమ్స్ వైస్ ఛాన్సలర్ ఆర్ వి కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు.డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ స్విమ్స్ పరిపాలనలో కీలకమైన వైస్ ఛాన్సలర్,రిజిస్ట్రార్,డీన్,మెడికల్ సూపరిన్టెంట్,ప్రిన్సిపాల్ పదువలలో బీసీ ప్రొఫెసర్లు లేకపోవడం బాధకారం.అదేవిధంగా ఏడాది పాటు ఖాళీగా ఉన్న బీసీ లైసెనింగ్ అధికారిని త్వరగా నియమించాలని వైస్ ఛాన్సలర్ కు వినతి పత్రం ఇచ్చారు.

## వి.ఎం.గ్రూప్ అధినేత కేతన్ శివ ప్రీతమ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తిరుపతి విద్య, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** చిత్తూరు మాజీ ఎం.పీ దివంగత డా నారమల్లి శివ ప్రసాద్ పెద్ద అల్లుడు,వి ఎం కన్స్ట్రక్షన్ అధినేత,సినీ నిర్మాత స్వర్గీయ గుంతాటి వేణుగోపాల్ ద్వితీయ వర్ధంతి సందర్బంగా తిరుపతి రుయా ఆస్పత్రి మెయిన్ గేట్ వద్ద వి.ఎం.గ్రూప్ అధినేత కేతన్ శివ ప్రీతమ్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమ జరిగింది.ఈ సందర్బంగా ప్రీతం మాట్లాడుతూ పేదలను దృష్టిలో పెట్టుకొని ప్రథమ ద్వితీయ వర్దంతి కార్యక్రమంలో భాగంగా రుయా రోగులకు వారి సహాయకులకు అన్నదానం చేయడం జరుగుతుంది అని తెలిపారు.అంతేకాకుండా అనాథ ఆశ్రమాల్లో ఉంటున్న బుద్ధి మద్యం,వికలాంగు పిల్లలకు పండ్లు బిస్కెట్లు అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.చిత్తూరు మాజీ ఎం.పీ దివంగత డా నారమల్లి శివ ప్రసాద్ బ్రతికున్న రోజుల్లో ఆయనకు పేదలంటే ఎంతో ఇష్టమని చెప్పారు.తన రాజకీయ జీవితంలో సామాన్య బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని అలాగే వారు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.ఆయన బాటలోనే పెద్ద అల్లుడు,వి.ఎం.కన్స్ట్రక్షన్స్ అధినేత,సినీ నిర్మాత స్వర్గీయ గుంతాటి వేణుగోపాల్ పయనించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జి.కృతిక,శ్రీనివాస్ రాయల్,ఉమా శంకర్,రఫీ,శ్రీనాధ్ తదుపరి జీవీజీ ఫాలోయర్స్ పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ ఆపాలి




**పుత్తూరురూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ ఆపాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పుత్తూరులో అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖ స్టీల్ ప్లాంటు పరిస్థితి మరింత ఆందోళన కరంగా తయారైందని, రోజు రోజుకు పరిస్థితి దిగజారి పోయిందని అన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద భారీ పరిశ్రమకు రైతులు ఫ్యాక్టరీకి 20,000 ఎకరాలు భూములు ఇచ్చిందని, 32 మంది ప్రాణాలు త్యాగాలు బలి చేసిన అనంతరమే స్టీల్ ప్లాంటును సాధించుకున్నారన్నారు. నేటికీ రెండు మాసాలు దాటినా కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంటును సమర్థవంతంగా నడపడానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోగా ప్లాంటును నాశనం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం టీడీపీ నాయకత్వం మోదీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి విశాఖ స్టీల్ ప్లాంటును కాపాడాలని వారు డిమాండ్ చేశారు. . కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మహేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు విజయ్, పి.భాస్కర్, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి పురుషోత్తం, సీఐటీయూనాయకులు యాషన్ బాషా, రమేష్, కృష్ణమూర్తి, వెంకటేష్, ధన, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం ఆలయం వద్ద ప్రత్యేక ఆకర్షణగా కృత్రిమ ఏనుగులు



కాణిపాకం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం అలంకరణలో భాగంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కృత్రిమ ఏనుగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం వద్ద ప్రత్యేక అలంకరణలు చేపడుతుంటారు. ఈమేరకు ఈఏడాది ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్ తమిళనాడు ఆలయాల వద్ద ఏర్పాటు చేసే కృత్రిమ ఏనుగులను మొట్టమొదటి సారిగా కాణిపాకం ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈఏనుగుల బొమ్మలు నిజమైన ఏనుగుల వలె చేసే ఘీంకారం శబ్దాలు, తొండాలు, చెవులను ఊపడం భక్తులను, పిల్లలను, పెద్దలను విశేషంగా అలరిస్తున్నాయి. ఈకృత్రిమ ఏనుగులను స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ఆలయ ఈఓ గురుప్రసాద్‌తో కలసి ప్రారంభించగా ఆలయ అధికారులు వీటిని విఐపి గేటు ముఖద్వారం ఇరువైపులా ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక మాజీ సర్పంచ్ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా ఎమ్మెల్యే మురళీమోహన్ మంగళవారం కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శనానంతరం స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను అందజేశారు.

## గణనాధునికి వైభవంగా గ్రామోత్సవం



కాణిపాకం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహోత్మత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన మూషికవాహనసేవ సందర్భంగా ఉదయం సిద్ధిబుద్ధి సమేత గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం యాగశాలలో అర్చకులు యాగమూర్తికి శాస్త్రోక్తంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే అలకంరించిన సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు స్వామి, అమ్మవార్లకు మొక్కులు తీరుచ్చకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ ఆధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## శాస్త్రసోక్తంగా కాణిపాకంలో బలిహరణం



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహోత్మత్సవాల్లో భాగంగా మంగళవారం శాస్త్రోక్తంగా బలిహరణం కార్యక్రమంను నిర్వహించారు. దేవస్థానంలో ఈనెల 7 నుండి స్వామివారి వార్షిక బ్రహోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం నుండి ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ స్వామివారు ఊరేగే వీధుల్లో 8 దిక్కుల్లో బలిహరణం నిర్వహిస్తుంటారు. ఈమేరకు శైవాగమన శాస్త్ర ప్రకారం త్రిశూలాన్ని ప్రత్యేక పల్లకిల్లో వుంచి మంగళవాయాద్యాల నడుమ ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో గ్రామ పుధుల్లో ఊరేగిస్తూ బలిహరణ ం నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఈకార్యక్రమంను మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## అబ్బురపరచిన సాంస్కృతిక కార్యక్రమాలు



కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం భక్తుల కాలక్షేపం నిమిత్తం ఏర్పాటు చేసిన పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. మంగళవారం మూషిక వాహనసేవ సందర్భంగా స్థానిక ఆస్థాన మండపంలో దేవస్థానం, ఉభయదారుల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులచే ఉదయం నుండి రాత్రి వరకు పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈమేరకు హరికథలు, భక్తిగీతాలు, కూచిపూడి, భరతనాట్యం, పౌరాణిక నాటక ప్రదర్శనలు, కోలాటాలు, చెక్కభభజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి.

## కాణిపాకంలో నేడు (బుధవారం)

పగలు : అభిషేకం, చిన్న శేషవాహనం రాత్రి : బంగారు పెద్ద శేషవాహనం

ఉభయదారులు : కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టఇండ్లు, మిట్టఇండ్లు, కొత్తపల్లె, అడప గుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ంశస్థులు.

సాంస్కృతిక కార్యక్రమాలు: ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు ఎస్.కోదండరామస్వామి జె.కొత్తూరు వారిచే ధార్మికోపాన్యాసము, 11 నుండి 12 గంటల వరకు ఎం.కోదండయ్య తుంబపాళ్యం, 12 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంటల వరకు సి.మస్తాన్ బాబు తిరుపతి వారిచే భక్తి గీతాలు, 2 గంటల నుండి 5 గంటల వరకు సుమతి భాగవతారిణి, తిరుపతి వారిచే హరికథ, సాయంత్రం 5 గంటల నుండి సాయి కిరణ్ వారిచే భక్తిగీతాలు, 6 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు శిల్పారామ తిరుపతి, 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీవినాయక విద్యామందిర్, ఐరాల క్రాస్, 8 గంటల నుండి 9 గంటల వరకు రాధాకృష్ణ ట్రస్ట్ అండ రాధాకృష్ణ కళాక్షేత్రం రాజమం డ్రి, 9 గంటల నుండి 10 గంటల వరకు బి.ఉమశ్రీ తిరుపతి వారిచే కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు, 12 గంటల నుండి 2 గంటల వరకు శ్రీలక్ష్మి చెన్నకేశవ నాట్యమండలి నెల్లూరు వారిచే పౌరాణిక నాట్య ప్రదర్శన,

# వైభవంగా శ్రీశ్రీశ్రీ కట్ట పుట్టాలమ్మ జాతర

### అమ్మవారిని దర్శించుకున్న బొజ్జల బృందమ్మ



రేణిగుంట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: అమ్మవారి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి, మాజీ మంత్రి దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడిలో రెండు రైల్వే ట్రాక్‌ల మధ్య కొలువుతీరిన శ్రీశ్రీశ్రీ కట్ట పుట్టాలమ్మ జాతర ఆనవాయితీ ప్రకారం మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. ఉదయం అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు వారికి అమ్మతల్లికి పొంగళ్లు పొంగించి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. అమ్మవారిని బొజ్జల బృందమ్మ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతర నిర్వాహకులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. జాతర నిర్వాహకులు కె.వి.చలం, పాడి రాజేంద్ర, శ్రీనివాసులు, మోహన్, బాబు, సుధాకర్, తదితరులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న వరాఇలో డీఎస్పీ వెంకటాద్రి, అర్బన్ సీఐ శరత్‌చంద్ర, స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు బుజ్జినాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, ముని చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## "హెల్మెట్"వేసుకుని బండి నడుపుతాం

### -వాహనదారులచేత పోలీసుల ప్రమాణం



తిరుమల, సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతినుండి తిరుమలకు వచ్చే సమ యంలో, తిరిగి వెళ్ళేటప్పుడు హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనాలు నడుపుతామని వాహన దారులతో ట్రాఫిక్ పోలీసులు ప్రమాణం చేయిం చారు. ఘాట్‌లో ద్విచక్రవాహనదారులు ప్రమా దాల బారిన పడకుండా ఉండేందుకు తప్పని సరిగా "హెల్మెట్"ధరించి రావాలని తిరుమల డిఎస్పీ విజయశేఖర్ ఆదేశాలతో ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్ మంగళవారం ఉదయం తిరుమల రెండోఘాట్‌లో హరిణి శిబిరం వద్ద ఆకస్మిక తనిఖీలు చేసి హెల్మెట్ ధారణ అవసరాన్ని తెలియజేశారు.



**తిరుమలలో కర్నాటక గవర్నర్ దాపర్ చంద్ గెహ్లాట్‌కు స్వాగతం పలుకుతున్న డిప్యూటీ ఈఓ భాస్కర్, ఓఎస్‌డి సత్రా నాయక్**

ప్రభాతవార్త, తిరుమల

## జాతీయ అవార్డు గ్రహీతను సత్కరించిన కలెక్టర్

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం ఊరందూరు ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కూనాటి సురేష్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన సందర్భంగా తిరుపతి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్వర్ ఉపాధ్యాయుడు సురేష్‌ను ఘనంగా సత్కరించారు. సురేష్ చేసినటువంటి విద్యాసంబంధమైన సేవలను కొనియాడారు. కూనాటి సురేష్ మాట్లా డుతూ తన ప్రయాణంలో చేసినటువంటి డిజిటల్ విద్యాను పాఠ్య పుస్తకాల రచనను మాధ్యూరచనలు యూట్యూబ్ వీడియోలు ఆన్‌లైన్ క్లాసులు యాప్‌ల తయారీ తదితర వాటి గురించి జిల్లా కలెక్టర్‌కు చక్కగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్, తిరుపతి, పుత్తూరు ఉప విద్యాశాఖాధికారులు, ఎంఈవో బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధికి ఎంఎల్‌ఏ రూ.75లక్షల విరాళం





శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

విజయవాడ వరదబాధితుల సహాయార్ధం తన వంతు సాయంగా శ్రీకాళహస్తి ఎంఎల్‌ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి రూ.75లక్షలు చెక్కును మంగళవారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు అందించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ఇలాంటి విపత్తులు వచ్చినపుడు అందరు అండగా నిలబడి ఆదుకోవాలని ఇక్కడే ఉండి పరిస్థితిని సమీక్షించి ప్రజలకు కావాల్సిన సదుపాయలు కల్పించాలని సిఎం తెలిపినట్లు సుధీర్‌రెడ్డి తెలిపారు. అలాగే తెలంగాణాలో ఉన్న రైజ్ పవర్ కంపెనీ అధినేత, శ్రీకాళహస్తి ఎంఎల్‌ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి మిత్రుడు గరుడపల్లి సంజయ్‌గుప్తా నారా లోకేష్‌ను కలసి రూ.50లక్షలు విరాళంగా అందించారు. అనుకోని ఉపద్రవం విజయవాడను ముంచెత్తడంతో దాతలు తమకు తోచిన విధంగా సిఎం సహాయనిధికి సొంతంగా విరాళాలు అందిస్తున్నారు. ఈసందర్భంగా కంపెనీ అధినేత గరుడపల్లి సంజయ్‌గుప్తాను మంత్రి లోకేష్ అభినందించారు.

## ఆదిమూలంకు మద్దతుగా దళిత నేతలు ధర్నా

పిచ్చాటూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే ఆదిమూలంకు మద్దతుగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం దళిత నేతలు మహిళలు ధర్నా చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టే షన్‌లో సమగ్ర దర్యాప్తు చేసి వారి కుట్రలో పావుగా మారిన వరలక్ష్మిని ప్రోత్సహిం చిన వారికి శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ పెత్తం దారి వ్యవస్థతో అణగారిన దళిత జాతి ప్రజా ప్రతినిధులను తన చెప్పు చేతల్లో ఉంచుకుని పెత్తనం చలాయిస్తున్నారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డిని ఎదిరించి పెత్తందారి పోకడలను ప్రజలకు వివరించి గెలిచిన ఏకైక వ్యక్తి ఆదిమూలం అన్నారు. ఇసుక దోపిడీ కోసం అబ్జర్వర్ చంద్రశేఖర్‌నాయుడు చేసిన కుయుక్తులు చల్లకపోవడంతో టీడీపీ అసమతి వాదులు మునస్వామి యాదవ్, గిరిబాబు, బాలరాజు, శివకుమార్‌లు కుట్ర రాజకీయాలతో ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు పడేలా చేశారన్నారు. ఎమ్మెల్యేపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.

# విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేస్తే అడ్డుకుంటాం - సిఐటియు



గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

గూడూరులో పాత బస్టాండ్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు పరంను వ్యతిరేకిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్‌లో సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ విశాఖ స్టీల్ దేశంలోనే నాణ్యతమైన డిమాండ్ ఉన్న స్టీల్ ప్లాంట్ అని కావాలనే ఉత్పత్తి తగ్గించి కేంద్ర బిజేపి విశాఖ స్టీల్‌ను నష్టాల్లోకి నెట్టి ప్రైవేటుకు అప్పగించాలని కుట్ర చేస్తున్నదని వారు ఆరోపించారు. గత ఏడాది రోజుకు 10 కోట్లు నష్టం రాగా, నేడు రోజుకు 15 కోట్లు చొప్పున నష్టం వస్తుందన్నారు. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖ స్టీల్ ప్లాంట్‌ను, కేంద్ర మంత్రి కుమార్ స్వామి, సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మలు, స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి స్టీల్ ప్లాంట్ దేశంలోనే అత్యున్నతమైనదని అన్నారని వారు గుర్తు చేశారు. 45 రోజుల్లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను రక్షించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని, మోడీని ఒప్పించి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపిస్తామని ప్రకటించారని, నేటికి రెండు మాసాలు దాటిన చర్యలు చేపట్టుకపోగా ప్లాంటును నాశనం చేయడానికి అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేస్తూ ఉందని వారు అన్నారు. దేశంలో అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులు ఉన్నా ఒక్క విశాఖ స్టీల్ ప్లాంట్ మాత్రమే సొంత గనులు లేవని వారు తెలియజేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించడానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని, అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి జోగి కుమార్, జిల్లా సీనియర్ నాయకులు టి. వెంకటరామిరెడ్డి, బివి రమణయ్య, ఎస్. సురేష్, పుట్టా శంకరయ్య, కె. డేవిడ్, కె. సుబ్రమణ్యం, సిహెచ్ చిరంజీవి, సిహెచ్ చంద్రశేఖర్, అడపాల ప్రసాద్, ఆర్. శ్రీనివాసులు, గుర్రం రమణయ్య, జి. మధు, సేలం శేఖరాచారి, అడపాల ప్రసాద్, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ కలుపుకుని పనిచేస్తా !

### -తిరుపతి నగరకాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టిబాబు



తిరుపతి, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:

పార్టీలో సీనియర్లు, ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలను అందరినీ కలుపుకుని పనిచేస్తానని, వారిలో తానూ ఒక్కడిగా మెలగి సమన్వయంతో పార్టీని బలోపేతం చేస్తానని తిరుపతి నగరకాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు ఉద్ఘాటించారు. పార్టీని తిరుపతినియోజకవర్గంలో ముందుకు నడిపించడమే తన బాధ్యత అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో పలు రకాల పదవులు, హోదాలో పనిచేసిన తనకు పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానన్నారు. తిరుపతి నగరకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా గౌడపేర చిట్టిబాబును నియమిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రణాళికలు రూపొందించు కుంటానని, పార్టీ నేతల ఆశయసాధనకు ,పార్టీ బలోపేతానికి శక్తివంచనలేకుండా పనిచేస్తానని చిట్టిబాబు అన్నారు. తిరుపతిలో పార్టీ సీనియర్ నాయకఉలు, మేధావులు, పెద్దలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరి సహాయసహకారాలతో సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. గ్రామస్థాయిలో,50 డివిజన్లలో పార్టీని పున:నిర్మాణం చేస్తానని ,పేదబడుగు బలహీనవర్గాలు, ఎస్సీఎస్టీలు, మైనార్టీలు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. డివిజన్‌లలో స్వయంగా తిరిగి ప్రజలతో మమేకమవుతానన్నారు. అందరి సహాయసహకారాలు తీసుకుని తాను పార్టీని ముందుకు నడుపుతానన్నారు.

## టిప్పర్ వాహనంతో సహా ఇసుక సీజ్

కుప్పం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని మల్లానూరు ప్రాంతం నుంచి తమిళనాడుకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను కుప్పం పోలీసులు సీజ్ చేశారు. సింగారపురంకు చెందిన తమిళరసన్ అనే వ్యక్తి తమిళనాడు రాష్ట్రం వాణియంబాడికి చెందిన వ్యక్తి యొక్క టిప్పర్(టిఎన్ 45బిబి 4794)లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. టిప్పర్‌తో సహా ఇసుకను సీజ్ చేసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# మాతృ, శిశు మరణాలు సంభవించకుండా చర్యలు

### - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



భవిష్యత్తులో మాతృ, శిశు మరణాలు సంభవించకుండా పక్కాగా నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఓ.ప్రభావతిదేవి, డిఐఓ డాక్టర్ హనుమంతరావు, డిఎంఆర్ జిల్లా నోడల్ ఆఫీసర్ జానకిరావు, మెడికల్ ఆఫీసర్లతో కలిసి 2024 ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు జిల్లాలో జరిగిన ఐదు మాతృ మరణాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గర్భవతికి అధిక రక్తపోటు, రక్తహీనత, పౌష్టికాహారలోపం వల్ల కాన్పు సమయంలో జరిగే మాతృ మరణాలను వైద్యాధికారులు ముందస్తు ప్రణాళిక ద్వారా నివారించాలని, సరైన పద్ధతిలో గర్భవతులకు కౌన్సెలింగ్ చేయాలని, గ్రామీణ స్థాయిలోని హైరిస్క్ గర్భవతులకు అన్ని పరీక్షలు నిర్వహించి కాన్పుకు వారం రోజుల ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి వారికి ఆర్థిక, ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఎక్కడైనా మాతృ మరణాలు జరిగితే సంబంధిత డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు గ్రామ స్థాయిలో నిరంతరం పర్యటించి గర్భవతులను గుర్తించి వారికి సరైన జాగ్రత్తలు చెబుతూ సకాలంలో వైద్య సేవలు అందించినట్లైతే మాతృ మరణాలను తగ్గించవచ్చునన్నారు. ఏరియా ఆసుపత్రులు, పిహెచ్‌సిల్లో అన్ని రకాల మందులను అందుబాటులో వుంచుకోవాలన్నారు. విధి నిర్వహణ సమయంలో ఏ ఒక్క వైద్య సిబ్బంది లేదని తెలిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డాక్టర్ గోవర్ధన్, డాక్టర్ శిరీష, డాక్టర్ బాలాజీ, డాక్టర్ లత, డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ అనిల్‌బాబు, డాక్టర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.